ఓపెన్ డిగ్రీ, పీజీ ప్రవేశాలకు గడువు పెంపు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 19: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయంలో డిగ్రీ, పీజీలో ప్రవేశాల గడువును ఈ నెల 31 వరకు పొడిగించి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణ్‌నా యక్ సోమవారం ఒక ప్రకటనలో తెలి పారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకొని, కళాశాలకు వచ్చి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చేయించుకో వాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 73829 29705లో సంప్ర దించాలని సూచించారు.

దూర విద్యాకేంద్రం కోఆర్డినేటర్‌గా హతీరాం

హతీరాం

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 19: అంబేద్కర్ విశ్వవిద్యాలయ అభ్యసన కేంద్రం కోఆర్డినేటర్‌గా ప్రభుత్వ కళాశాల చరిత్ర అధ్యాపకుడు హతీరాంను నియమించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌నాయక్ ఒక ప్రకటలో పేర్కొన్నారు. హతీరాంను కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా నాకుయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **తెల్లూరి @ తెలూరి పుల్లమ్మ**, W/o : **వీరస్వామి, వయస్సు** : 50 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 1-170/B, మన్నెగూడెం, డోర్నకల్ మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : గ్రామపంచాయితి మన్నెగూడెం, మండలం, మండల పరిషత్తు డోర్నకల్, జిల్లా, జిల్లా పరిషత్తు మహబూబాబాద్ మరియు జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్ రిజిస్ట్రార్ మహబూబాబాద్ వారి పరిధిలోని గల మన్నెగూడెం గ్రామ పంచాయితి ఇ.నెం. 1-170/B (Assessment No. 661)లోని RCC కప్పు గల గృహ విస్తీర్ణం. 718.22 చ॥ఫీట్లు, గృహముతో సహా మొత్తం స్థలం విస్తీర్ణం. 244.27 చ॥గ॥లు, సమము 204.24 చ॥మీ॥లు, **డాక్యుమెంట్ నెం. 7284/2024** గల ఆస్తికి హద్దులు : **తూర్పు** : గ్రామ పంచాయితి రోడ్డు, **పడమర** : పాడిశెట్టి కొండయ్య గారి స్థలం, **ఉత్తరం** : జంపాల రంగయ్య గారి గృహము, **దక్షిణం** : గ్రామ పంచాయితి రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మరిపెడ బంగ్లా మండలం, సీతారాంపురం గ్రామ కాపురస్తుగు శ్రీ గుగులోత్ అశోక్, తండ్రి: వీరన్న, నివాసం: గ్రామము సీతారాంపురం, మండలం మరిపెడ బంగ్లా, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 1327/2021, తేది: 28-01-2021, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయము గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేనే ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (5) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మరిపెడబంగ్లా మండలం, మరిపెడ బంగ్లా రెవిన్యూ పరిధిలోని సర్వే నెం. 471/ఆ, విస్తీర్ణం 96.14 చ.గ. లేదా 80.38 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: జక్కోజు బ్రహ్మచారి గారి స్థలం, పడమర: రామచారి గారి స్థలం, ఉత్తరం: ప్రపోజుడు రోడ్డు, దక్షిణం: పి. నిర్మల గారి స్థలం.
తేది. 19-08-2024
ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★**త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు** వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

ఆత్మీయ, అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్


కేసముద్రం: సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధ్యక్షుడు సమ్మయ్యగౌడ్‌కు రాఖీ కడుతున్న మహిళలు

మహబూబాబాద్ రూరల్/కురవి/ బయ్యారం/ కేసముద్రం/ గార్ల/ పెద్దవంగర/ గూడూరు/తొర్రూరు/ ఇనుగుర్తి/ నెల్లికుదురు/ దంతాలపల్లి/ నర్సింహులపేట/చిన్నగూడూరు/ గంగారం, ఆగస్టు 19: అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను సోమవారం జిల్లాలో ఘనంగా జరుపుకొన్నారు. అక్కా చెల్లెలు కలిసి అన్నదమ్ములకు రాఖీలు కట్టి రక్షగా ఉండాలంటూ ఆకాంక్షించారు. నీకు నేను రక్ష.. నాకు నువ్వు రక్ష.. మనిద్దరం సమాజానికి రక్ష.. అంటూ స్వీట్స్ పంచి ప్రేమాభిమానాన్ని చాటుకొని, ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకొని ఆనందంగా గడిపారు. దీంతో అన్నదమ్ములు వారికి కానుకలు అందజేసి ఆశీర్వచనం తీసుకున్నారు. మానుకోటలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌కు ఆయన అక్కా, చెల్లెల్లు రాఖీలు కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. బయ్యారం పోలీస్ స్టేషన్‌లో సీఐ రవికుమార్, సిబ్బందికి మహిళా కానిస్టేబుళ్లు రాఖీ కట్టారు. కేసముద్రంలో పేదలకు ఆర్థికంగా సహకారం అందిస్తూ అండగా ఉంటున్న సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్‌కు మహిళలు రాఖీ కట్టి ఆత్మీయతను చాటుకున్నారు. బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ఖానీంకు ఆయన చెల్లెల్లు గౌసియా రాఖీ కట్టారు. తొర్రూరు మండల కేంద్రంలోని వందేమాతరం ఫౌండేషన్‌లో అక్కాచెల్లెళ్లు, అన్నా తమ్ముళ్లకు దూరంగా ఉంటున్న వారికి లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో రాఖీలు కట్టించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షుడు చిదిరాల నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని, రక్షాబంధన్ ప్రాముఖ్యతను ఇతిహాస చరిత్రను వివరించారు. జిల్లా క్యాబినెట్ అసిస్టెంట్ సెక్రటరీ, సీనియర్ మెడికల్ ఆఫీసర్ కిరణ్‌కుమార్, క్లబ్ ప్రధాన కార్యదర్శి రమేశ్, కోశాధికారి శంకర్, సహాయ కార్యదర్శి రవీందర్‌రెడ్డి, పీజీడీసీ ప్రతాపని వెంకటేశ్వర్లు, వీఎంఎఫ్ డైరెక్టర్ టీ రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు. సోమవారం సెలవు లేకపోవడంతో ఇనుగుర్తిలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకులానికే వచ్చి అన్నదమ్ములు రాఖీలు కట్టించుకొని ఆశీర్వాదం తీసుకున్నారు. మరిపెడలో మాజీ ఎంపీపీ గుగులోత్ అరుణ బీఆర్ఎస్ నియో జకవర్గ యువజన నాయకుడు డీఎస్ రవిచంద్ర, మైనార్టీ జిల్లా నాయకుడు ఆయూబ్‌పాషాకు రాఖీ కట్టారు.

జిల్లాలో ఘనంగా రాఖీ పండుగ

తొర్రూరు: వీఎంఎఫ్ ఫౌండేషన్‌లో విద్యార్థులకు రాఖీలు కడుతున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

మరిపెడ: రవిచంద్రకు రాఖీ కడుతున్న మాజీ ఎంపీపీ అరుణ

బయ్యారం: పోలీస్ స్టేషన్‌లో రాఖీ వేడుకల్లో సీఐ రవికుమార్

వైద్యురాలి హత్యపై సమగ్ర విచారణ జరపాలి

తొర్రూరులో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న వామపక్ష పార్టీల నాయకులు

తొర్రూరు, ఆగస్టు 19: కోల్‌కతాలో ట్రెయినీ డాక్టర్‌పై లైంగికదాడి, హత్య ఘటనపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు తమ్మెర విశ్వేశ్వరరావు, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బొల్లం అశోక్ కేంద్ర ప్రభుత్వం, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గాంధీ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 78 సంవత్సరాల స్వాతంత్ర్య భారత దేశంలో ప్రభుత్వాలు నేటికీ విద్యార్థినులు, మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో మద్యం, డ్రగ్స్, అశ్లీల చిత్రాలు, బూతు సాహిత్యాలను పూర్తి స్థాయిలో అరికట్టకుండా దిశ, నిర్భయ వంటి చట్టాలెన్ని తెచ్చినా ఉపయోగం ఏమిటని పాలకులను ప్రశ్నించారు. పశ్చిమబెంగాల్ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం ఈ విషయంపై స్పందించకుండా మౌనం పాటించడం వెనుక ఆంతర్యమేమిటని విమర్శించారు. తక్షణమే స్పందించి నిందితులను కఠినంగా శిక్షించాలని, వైద్య విద్యార్థిని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు ఎండీ యాకూబ్, బందు మహేందర్, పేరబోయిన కిరణ్‌కుమార్, జమ్ముల శ్రీను, గణపురం లక్ష్మణ్, పరశురాం, ముద్రబోయిన వెంకన్న, బొల్లు వెంకన్న, కుమార్, శ్రీశైలం, కందుల యాకయ్య, మహేశ్, కొమురెల్లి, రాములు, వెంకన్న, రవి, భాస్కర్, సాంబయ్య పాల్గొన్నారు.

హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ర్యాలీ

గార్ల: కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ మౌమితపై లైంగిక దాడి, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించి ఉరిశిక్ష వేయాలని హిందూ ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గాంధీ పార్కు నుంచి నెహ్రూ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.

'ప్రజావాణి' దరఖాస్తులను పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ డేవిడ్

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 19: ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను ఆయన స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి రెవెన్యూ శాఖలో 7, పంచాయతీలో ఒకటి, ఎల్డీఎంలో ఒకటి, గ్రామీణాభివృద్ధిలో ఒకటి, డీఎఫ్‌వోలో ఒకటి, పోలీస్‌శాఖలో ఒకటి, స్త్రీ శిశుసంక్షేమ శాఖలో ఒకటి, మొత్తం 13 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి సమస్యలను త్వరగతిన పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సీతారామ ప్రాజెక్టు జలాలు ఏజెన్సీ ప్రాంతాలకు రాకుండా ప్రభుత్వం కుట్ర

సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

గార్ల, ఆగస్టు 19: సీతారామ ప్రాజెక్టు జలాలు ఏజెన్సీ ప్రాంతాలకు రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని సీపీఐ రాష్ట్ర నాయకుడు కట్టెబోయిన శ్రీనివాస్, ఏఐకేఎంఎస్ నాయకుడు జడ సత్యనారాయణ, సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆదివాసీ, గిరిజన ఏజెన్సీ మండలాలైన బయ్యారం, గార్ల మండలాలకు సీతారామ ప్రాజెక్టు నీరు అందించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు గార్ల మండలం తాకి వెళ్తుంటే ప్రభుత్వ మాత్రం జలాలను వేరే మండలాలకు తరలిస్తోందని ఈ సందర్భంగా వారు విమర్శించారు.

తారసింగ్ బావి తండాలో తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీనాయక్

గిరిజనుల సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక తీజ్

మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్

నెల్లికుదురు, ఆగస్టు 19: గిరిజనుల సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక తీజ్ ఉత్సవాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మండలంలో తారసింగ్‌బావి, నల్లగుట్టతండా, జామతండా, నల్లగుట్ట తండా, రత్తిరాంతండాలో సోమవారం నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. గిరిజన సంప్రదాయం ప్రకారం శ్రావణమాసంలో రాఖీ పౌర్ణమి రోజు ప్రారంభమై 9 రోజుల పాటు నిర్వహించి ముగింపు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో నాయకులు నాయిని సత్యపాల్‌రెడ్డి, ఎద్దళ్ల యాదవ రెడ్డి, కాసం లక్ష్మారెడ్డి, ప్రభాకర్‌గౌడ్, బాలాజీనాయక్, యెన్నం క్రాంతిరెడ్డి, మద్ది రాజేశ్, పూర్ణ, గిరిజనులు పాల్గొన్నారు.

భారత్ బంద్‌ను జయప్రదం చేయాలి

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి

సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్

నెల్లికుదురు, ఆగస్టు 19: ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ నెల 21న నిర్వహించ తలపెట్టిన భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని మాలమహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ అన్నారు. మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో సోమవారం మాల మహానాడు మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంబేద్కర్ బోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదాల్ని పెట్టి దళితులంతా సంఘటితంగా కలిసి దళిత రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని చెబితే కొందరు రాజకీయ నాయకులు వారి స్వార్థం కోసం అన్నదమ్ముల్లా కలిసున్న తమను విడదీసి పాలించాలనే కుట్రలో ఉన్న విషయం ఇప్పటికైనా మాల, మాదిగ సోదరులు గ్రహించాలన్నారు. 'వర్గీకరణ వద్దు.. ఐక్యత ముద్దు' అనే నినాదాన్ని కాపాడుకునే దిశగా పోరాటానికి సిద్ధం కావాలన్నారు. బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో తొర్రూరు పట్టణ అధ్యక్షుడు గారా అనిల్, అద్దంకి యువసేన మండల అధ్యక్షుడు బాణాల సంజీవ, జిల్లా నాయకులు మల్లెపల్లి వెంకన్న, ఎన్నామల్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏవోగా మహేందర్ బాధ్యతల స్వీకరణ

ఏవో మహేందర్‌ను సన్మానిస్తున్న ఫర్టిలైజర్ షాపు యజమానులు

ఇనుగుర్తి, ఆగస్టు 19: ఇనుగుర్తి మండల వ్యవసాయ అధికారిగా భూక్యా మహేందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలో విధులు నిర్వర్తించిన ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇనుగుర్తిని మండలంగా ఏర్పాటు చేసిన తర్వాత తొలిసారిగా ఏవో నియామకం జరిగింది. రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ వ్యవసాయంలో విప్లవాత్మకమైన మార్పులపై దిశానిర్దేశం చేస్తానని ఏవో మహేందర్ తెలిపారు. అనంతరం ఇనుగుర్తి మండల ఫర్టిలైజర్ షాప్స్ యజమానులు గంజి సురేందర్‌రెడ్డి, సంతోష్, మోహన్ ఏవో మహేందర్‌ను శాలువాలతో సన్మానించారు.

'రుణమాఫీ'పై మాట తప్పిన ప్రభుత్వం

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 19: తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో 'చలో హైదరాబాద్' పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి ఎంతో ఆశ చూపించి, కనీసం 45శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ చేయకుండా చేతులు దులుపుకొన్నదన్నారు. సీఎం స్థాయిలో దేవుళ్లపై ప్రమాణాలు చేసి కూడా రైతుల రుణమాఫీ చేయలేదన్నారు. రేషన్ కార్డును ప్రామాణికంగా చేయడంతో చాలా మంది రైతులకు నష్టం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకారం ఇచ్చిన హామీలను అమలు చేయాలనే ప్రధాన ఉద్దేశంతో ఈ నెల 22న హైదరాబాద్‌లో ఆందోళన కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఇందిరా పార్క్ నుంచి సుందరయ్య విజ్ఞాన కేంద్రం వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తామని, అధిక సంఖ్యలో రైతులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఋ కార్యక్రమంలో వీరన్న, సూర్యం, పైండ్ల యాకయ్య, రాజు, నరేశ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అమెరికా హానర్‌కు ఫకృద్దీన్ ఎంపిక

ఫకృద్దీన్

మరిపెడ, ఆగస్టు 19: మరిపెడ మున్సిపల్ కేంద్రానికి చెందిన ఫకృద్దీన్ ప్రతిష్టాత్మకమైన అమెరికా హానర్‌కు ఎంపికయ్యారు. పట్టణ ప్రముఖులు ఫకృద్దీన్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వరల్డ్ ఫొటోగ్రఫీ సందర్భంగా ఇమేజ్ కొలీగ్ సొసైటీ అమెరికా(ఐసీఎస్) వారు ఈ సంవత్సరం మనదేశం నుంచి 13 మందిని ఎంపిక చేయగా, తెలుగు రాష్ట్రాలకు చెందిన నలుగురిలో తాను కూడా హానర్‌గా ఎంపికైనట్లు తెలిపారు. హానర్ ప్రదానోత్సవం డిసెంబర్ ఒకటిన విజయవాడలోని బలోస్తన్ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రఫీ అకాడమీ ఆధ్వర్యంలో అందించనున్నట్లు తెలిపారు. తన ఎంపికకు సహకరించిన ఏపీ ఫొటోగ్రఫీ అకాడమీ చైర్మన్ తమ్మా శ్రీనివాసరెడ్డి, ముంబైయ్‌కి చెందిన సమీర్ మధుకర్ మోహితేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మిర్చి నారుపై గడ్డి మందు పిచికారీ

డోర్నకల్, ఆగస్టు 19: మిర్చి నారుపై గడ్డి మందు పిచికారీ చేసిన ఘటన పెరుమాండ్ల సంకీస గ్రామంలో సోమవారం జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కౌలు రైతులు అన్నదమ్ములు నాగునూరి ఉపేందర్, కోటేశ్వరరావు 8 ఎకరాలు కౌలు తీసుకొని సాగు చేస్తున్నారు. మిర్చి పంట సాగు చేసేందుకు నారు వేశారు. రెండ్రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు మిర్చి నారుపై గడ్డి మందు పిచికారీ చేశారు. సోమవారం రైతులు నారును పరిశీలించగా, చనిపోయి ఉన్నది. గడ్డి మందు పిచికారీ చేయడంతో 8 ఎకరాలకు సరిపడా మిర్చి నారు చనిపోయిందని, సుమారుగా రూ.3లక్షలు నష్టం వాట్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

లైంగికదాడి నిందితులను కఠినంగా శిక్షించాలి

నయీంనగర్, ఆగస్టు 19 : కోల్‌కతా నగరంలో విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్‌పై లైంగిక దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు శ్రీనివాసరావు అన్నారు. కాళోజీ సెంటర్‌లో ధర్నా కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. నిందితులను గుర్తించి వారికి ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ హరిప్రసాద్

రైతుల సంక్షేమమే ధ్యేయం

డీసీసీబీ డైరెక్టర్, తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్ హరిప్రసాద్

తొర్రూరు, ఆగస్టు 19: రైతు సంక్షేమమే ధ్యేయంగా పీఏసీఎస్ చైర్మన్‌గా బాధ్యత చేపట్టిన నాటి నుంచి కృషి చేస్తున్నట్లు వరంగల్ డీసీసీబీ డైరెక్టర్, తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ అన్నారు. సోమవారం పీఏసీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను 2020లో పీఏసీఎస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి సొసైటీ అభివృద్ధికి కృషి చేశానని, గోదాం ఏర్పాటు చేసి 26 ప్యాడి సెంటర్‌ల ద్వారా ధాన్యం కొనుగోలు చేపట్టినట్లు తెలిపారు. అప్పటి కలెక్టర్ గౌతమ్ సహకారంతో ఎకరం ప్రభుత్వ భూమిలో భవన నిర్మాణం పూర్తి చేశానని, త్వరలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైస్ మిల్లు, పెట్రోల్ బంకు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తొర్రూరు డీసీసీబీలో రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా రైతులకు పెద్ద మొత్తంలో దీర్ఘకాలిక రుణాలు మంజూరు చేశామన్నారు. కొందరు రైతులకు వివిధ బ్యాంకుల్లో ఖాతా ఉండడం వల్ల వాటిని సరి చేయడంతో రుణమాఫీ ఆలస్యమవుతోందన్నారు. రాబోయే రోజుల్లో తొర్రూరు సొసైటీ రూపురేఖలు మార్చి రైతులకు రుణాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో సిబ్బంది వెలుగు సంతోష్, ఎన్ యాకయ్య, పీ శ్రీకాంత్, కే అనిల్, ఆర్ నవీన్ పాల్గొన్నారు.

పల్లెల్లో గాయత్రీ హోమం

దంతాలపల్లి, ఆగస్టు 19: శ్రావణమాసం, రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని మండలంలోని దంతాలపల్లి, కుమ్మరికుంట్ల గ్రామాల్లో పద్మశాలీ కులస్తులు గాయత్రిహోయం నిర్వహించారు. పద్మశాలీలు రాఖీ పౌర్ణమి రోజు సంప్రదాయంగా తమ కులదైవం మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసి యజ్ఞోపవీతాన్ని ధరించి గాయత్రీ హోమం జరిపారు. కార్యక్రమంలో సత్యనారాయణ, మాణిక్యం, బిక్షం, ఉపేందర్, నర్సయ్య, శ్రీను, సతీశ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కుమ్మరికుంట్లలో గాయత్రీ హోమంలో పాల్గొన్న పద్మశాలి కులస్తులు

బెల్ట్ షాపులను ఎత్తివేయాలి

బయ్యారం, ఆగస్టు 19: మండలంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను వెంటనే ఎత్తివేయాలని పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు తుడుం వీరభద్రం సోమవారం కోరారు. గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయని, యువత మద్యానికి అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. అంతేకాకుండా బాటిల్‌కు రూ. 50 అధనంగా అమ్ముతున్నారని, అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆరోగ్యమిత్రల సమస్యలు పరిష్కరించాలి

గూడూరు, ఆగస్టు 19: 17 ఏండ్లుగా సేవలందిస్తున్న ఆరోగ్య మిత్రల సమస్యలను వెంటనే ప